తోడేళ్లగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి

డోర్నకల్, మే 3 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ యలమద్ది మన్మథరావు అన్నారు. శుక్రవారం తోడేళ్లగూడెంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పగడాల అంజయ్య, గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీను, నాయకులు తాళ్లూరి సతీశ్, భూమ రమేశ్, యలమద్ది పవన్ పాల్గొన్నారు.

కవితక్కను గెలిపిద్దాం..

నెల్లికుదురు: బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపిద్దామని పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్వతమ్మగూడెంలో ఉపాధి పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవిత కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కరెంట్ కోతలు, నీళ్లు కరువుతో ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలతో అందలమెక్కిన కాంగ్రెస్ ఇప్పటి వరకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల కొమురయ్య, మహేశ్, సాధు శ్రీనివాస్, జెల్లకి సుధాకర్, మహేశ్, ఎల్లా రెడ్డి, మట్ట సురేశ్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

పెద్దవంగర/పెద్దవంగర(తొర్రూరు), మే 3 : పెద్ద వంగర మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌ను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. కాగా, ఎస్పీ తనిఖీకి వచ్చిన సమయంలో ఎస్సై లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ మధ్య కాలంలో వివిధ వర్గాల నుంచి వచ్చిన పలు ఆరోపణలు ఎస్పీ దృష్టికి రావడంతో స్టేషన్‌కు వచ్చినట్లు సమాచారం. అనంతరం తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక వసతులు, పరిసరాలను పరిశీలించారు. వారి వెంట సీఐ సంజీవ, తొర్రూరు ఎస్ఐలు జగదీశ్, రాజు, రాంజీనాయక్ తదితరులు ఉన్నారు.

తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్

- కవితను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచుతుంది
- ఆరు గ్యారెంటీల అమలుకు ప్రజల వెంటే బీఆర్ఎస్
- కేసీఆర్ పాలనలో నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లు..
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్

మాయమాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, మే 3 : కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. కురవి మండలంలోని నారాయణపురం, గుండ్రాతి మడుగు, కొత్తూరు(జీ), బంచరాయితండా, బంగారిగూడెం, తాట్యతండా, స్టేషన్‌గుండ్రాతి మడుగు, పోలంపల్లితండా, హరిదాసుతండా, రాజోలు, బలపాల, లింగ్యా తండా గ్రామాల్లో కవిత గెలుపు కోసం శుక్రవారం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. గ్రామ గ్రామాన ప్రజలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి తేదీతో సహా ప్రకటించి మోసం చేశారని అన్నారు. ఓట్ల కోసం ఇప్పుడు దేవుళ్లపై ఒట్లు పెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అబద్ధాలు నమ్మి ప్రజలు ఐదు నెలల్లోనే విలవిలలాడుతున్నారని, మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. ఇప్పటికైనా మేల్కొని పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కవితను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ఆరు గ్యారెంటీలు అమలు చేయిస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ విజన్‌తో వందేళ్ల అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఐదు నెలల పాలనలో రాష్ట్రం ఎడారిగా మారిందన్నారు. కేసీఆర్ పాలనలో పంటపొలాల్లో కాళేశ్వరం నీళ్లు పారేవని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పంటపొలాల్లో రైతుల కన్నీళ్లు పారుతున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎక్కడికి పోయినా అన్నదాతల ఆక్రందనలు, ఆర్తనాదాలే వినిపిస్తున్నాయన్నారు. ఎండిపోయి దెబ్బతిన్న పంటలకు, వడగండ్లతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం చెల్లించకుండా జాప్యం చేస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఉన్న 13అంశాలను తుంగలోకి తొక్కి ఓట్ల కోసం హైడ్రామా ఆడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, యూత్ మండల అధ్యక్షుడు బానోత్ రమేశ్, గ్రామాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న అంబలీష్

అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి

కేసముద్రం, మే 3: ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని పెనుగొండ, ఉప్పరపల్లి గ్రామాల్లోని పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట డాక్టర్ కృష్ణార్జున ఉన్నారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

నెల్లికుదురు, మే 3: విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి చెందిన ఘటన మండలంలోని వస్రంతండా శివారు లాలుతండాలో శుక్రవారం జరిగింది. బాధితుడు భూక్యా వెంకన్న కథనం ప్రకారం.. వెంకన్న తన ఎద్దును మేత కోసం వ్యవసాయ పొలం వద్ద వదిలాడు. అది మేసుకుంటూ వెళ్లి సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలి షార్ట్ సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. కాడెద్దు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.

చికిత్స పొందుతూ గీత కార్మికుడి మృతి

వెంకన్నగౌడ్ (ఫైల్)

పెద్దవంగర (తొర్రూరు), మే 3 : చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని గుర్తూరు గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గుర్తూరు గ్రామానికి ఉమ్మగాని వెంకన్నగౌడ్(42) తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, పొందుతూ మృతి శుక్రవారం చెందాడు. వెంకన్నకు భార్య రాధిక, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

డీలర్ కుటుంబానికి కవిత పరామర్శ

కురవి, మే 3 : రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు, కురవి డీలర్ పెనుగొండ వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నూతక్కి నర్సింహారావు, సంగెం భరత్, రాజూనాయక్, సాంబశివరావు, ఇరుగు వెంకన్న, కానుగంటి రాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వీరన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవిత

సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల నజర్

కురవి, మే 3 : ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు కురవి మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మొగిలిచర్ల, రాజోలు గ్రామాల్లో శుక్రవారం పోలీసులు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల లక్ష్యమన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే తమ ధ్యేయమన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్సై గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కార్మిక వ్యతిరేకి మోదీని గద్దె దించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మహబూబాబాద్ రూరల్, మే 3: కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోదీని గద్దె దించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలాజీ గార్డెన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు, కర్షకుల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశంలో మతతత్వ రాజకీయలకు పాల్పడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నట్లు తెలిపారు. దేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా పాలన కొనసాగడం లేదని, మహిళలపై అనేక చోట్ల దాడులు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీనాయక్, కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ శ్రీనివాస్‌రావు, విజయ్‌సారథి, అజయ్, కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

దంతాలపల్లి, మే 3 : మండలంలోని పెద్దముప్పారం, దాట్ల, దంతాలపల్లి, బీరిశెట్టిగూడెం గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు రషీత్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. మే 13న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లకు తాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం సూర్యాపేట రోడ్డులో ఏర్పాటు చేసిన చేక్ పోస్టును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నర్సింహరావు, డీఎస్పీ సురేశ్, సీఐ సంజీవ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై కరుణాకర్, ఆర్ఐ నజిముద్దీన్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కేసముద్రం , మే 3 : మండల కేంద్రంలోని గాంధీసెంటర్‌లో గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో దత్త భక్తుల ఆధ్వర్యంలో శుక్రవారం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దత్త భక్తులు బిజ్జాల ప్రభాకర్, లేగల భాస్కర్ రెడ్డి, తేరాల సమ్మయ్య, మంచన శంకర్‌రావు, లెంకలపల్లి నాగేశ్వరరావు, తేరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మడూరి లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలనేది..?

ఉదయం 10:30 దాటినా కార్యాలయానికి రాని రెవెన్యూ సిబ్బంది

ఇనుగుర్తి, మే 3 : ఇనుగుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఉదయం 10:30 గంటల వరకు ఒక్క అధికారి కూడా కార్యాలయానికి రాలేదు. వివిధ పనుల నిమిత్తం తహసీల్ కార్యాలయానికి వస్తున్న వారు అధికారులు, సిబ్బంది లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు.

ఖాళీ కుర్చీలతో ఉన్న ఎమ్మార్వో కార్యాలయం

ఎమ్మెల్యే కోరం కుటుంబానికి పరామర్శ

బయ్యారం, మే 3: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు పరామర్శించారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా, శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొయ్యగూడెంలోని ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్యే కనకయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి

Form C-1

(For Candidate publish in Newspapers, TV.)

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **MALOTH KAVITHA, W/o Bhadrunayak, Aged 44 Years, Resident of H.No.6-1-94/6/D, Kondapally Gopal Rao Nagar, Kankar Boad, Mahabubabad Town, Mahabubabad District, Telangana- 506101.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**16-MAHABUBABAD (ST) PARLIAMENTARY CONSTITUENCY, TELANGANA**

I, **MALOTH KAVITHA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl No.	(A) Pending cases			
	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1)	CC NO.23/2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL	FIR NO.121 OF 2014, Police station: BODRAI GOLLAGUDEM, GUDUR, MAHABUBABAD DIST.	Case is under investigation.	U/S.171(e)(f) 188 R/w. 34 IPC Sec. 127(a) RP Act. It is alleged that the candidate distributed money to voters and violated Model Code of conduct.
2)	Not Applicable	FIR NO.53 OF 2024 Police Station:DUMMUGUDEM, BHADRADI KOTHAGUDEM DISTRICT	Case is under investigation.	U/S.188,171(C) Of IPC. It is alleged that the candidate attended a meeting without prior permission and violated Model Code of conduct.

(B) Details about cases of conviction for criminal offences

Sl No.	Name of Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-
2	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-

Sd/-
MALOTH KAVITHA

విద్యార్థులు, ఉపాధ్యాయులకు సన్మానం

డీఎండబ్ల్యూవో శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

డోర్నకల్, మే 3 : పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను డీఎండబ్ల్యూవో శ్రీనివాస్ అభినందించారు. శుక్రవారం డోర్నకల్ మైనార్టీ పాఠశాలలో 10 జీపీఏ నుంచి 9.2 జీపీఏ సాధించిన విద్యార్థులను డీఎండబ్ల్యూవో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందన్నారు. తెలుగులో 12 మంది విద్యార్థులు 10 పాయింట్లు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయురాలిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిజ్వానా, ఉపాధ్యాయులు రామ, సరిత, ఉపేంద్ర, సఫీయా, పుష్ప లీల, కళావతి పాల్గొన్నారు.

పదిలో ప్రతిభ కనబరిచిన నిఖితకు సన్మానం

మహబూబాబాద్ రూరల్, మే 3 : మండలంలోని ఈదులపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లావుడ్యా నిఖిత పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించగా, శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు వీరయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పాఠశాల స్థాయిలోనే లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. పాఠశాల విద్యార్థులు నిఖితను ఆదర్శంగా తీసుకుని మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓం ప్రకాశ్, శ్రీను, కోటయ్య, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, స్వప్న పాల్గొన్నారు.

నిఖితను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

19వ వార్డులో ప్రచారం చేస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

మహబూబాబాద్, మే 3 : బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, స్థానిక ఎంపీని మళ్లీ గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన 19వ వార్డులో వార్డు అధ్యక్షుడు చిదిరాల శరత్, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని రకాల అభివృద్ధి కొనసాగిందన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, ఎడ్ల శ్రీను, నీలం వెంకటేశ్వర్లు, గునిగంటి జగన్, బాలు, రామకృష్ణ, సంతోశ్, కృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మార్కెటింగ్ టీం కావలెను

jobs Apply Now!

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధిని కోరుకునే యువకులకు చక్కని అవకాశం. నెలకు రూ. 20,000/- జీతం+పెట్రోల్ (2 వీలర్ తప్పనిసరి) + ఇన్సెంటివ్స్ + కమీషన్స్ ఇవ్వబడును. ఆసక్తి కలవారు తేది. 05-05-2024 (ఆదివారం) ఉ॥ గం. 10.30 నుండి మ॥ 1.30 ని.ల వరకు క్రింది అడ్రస్ నందు సంప్రదించండి. **ప్రగతి డెవలపర్స్,** డోర్ నెం. 2-5-478, రెండవ అంతస్తు, D.C. ప్లాజా, D.E.O. ఆఫీస్ ఎదురుగా, అదాలత్, హన్మకొండ. **సెల్: 6304362530.** NTW-000

CHANGE OF NAME

★Challa Narsimha Rao S/o Mohan Rao R/o 4-5-61/1 Nehru Center Mahabubabad 506101 Changed My Name as Challa Narasimha Rao NT-97262

FARM LANDS 100 ACRES @ YADADRI JANAGAON 2500/- DTCP APPROVED LAYOUT FREE Fencing & Gate DREAM HOMES REALTY 9542415599 9989099500

REAL ESTATE

★మీ ఇంటి ఖాళీ స్థలాలను, వ్యవసాయ భూములను మాకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మీరు ఆశించినంత పొందండి. వెంటనే సంప్ర: **Cell: 9394326111, 7981174745** NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565